కలిసి కొత్త శకాన్ని నిర్మిద్దాం!

- భట్టితో కలిసున్న ఫొటోను ట్వీట్ చేసిన కోమటిరెడ్డి
- పార్టీలో, ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారిన పోస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రేవంత్‌రెడ్డి సర్కార్‌లో ఏ మంత్రి ఎటువంటి నిర్ణయం తీసుకున్నా.. ఏ వ్యాఖ్య చేసినా అది చర్చనీయాంశంగా మారుతున్నది. తాజాగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం తన ట్విట్టర్(ఎక్స్)లో చేసిన పోస్ట్ ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో సంచలనానికి తెరతీసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను కలిసున్న ఫొటోను బ్యాక్‌గ్రౌండ్‌లో 'కలిసి కొత్త శకాన్ని నిర్మిద్దాం' అన్న క్యాప్షన్‌తో పోస్ట్ చేశారు. గ్రాఫిక్ చేసిన ఈ ఫొటోలో బ్యాక్‌గ్రౌండ్‌లో ప్రభుత్వ లోగోతో పాటు సచివాలయ చిత్రం కూడా ఉండటం గమనార్హం. ఈ పోస్ట్‌ను భట్టి విక్రమార్కకు ట్యాగ్ చేశారు. దీంతో ఈ పోస్ట్ కొద్ది సమయంలోనే వైరల్‌గా మారింది. కోమటిరెడ్డి చేసిన పోస్ట్‌లోని కొత్త శకాన్ని నిర్మిద్దాం అనే వ్యాఖ్యపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతున్నది.

రోడ్ల నాణ్యతలో రాజీపడొద్దు

- పనుల్లో జాప్యం లేకుండా చూడండి
- 15 రాష్ట్ర రోడ్లు జాతీయ రహదారులుగా మార్పు
- ఢిల్లీలో తెలంగాణభవన్ నిర్మాణంపై నేడు ఎంవోయూ
- అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 30(నమస్తే తెలంగాణ): రోడ్ల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, నిర్మాణంలో అలసత్వానికి తావివ్వొద్దని రోడ్లు, భవనాలశాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. 15 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు జనవరి మొదటి వారంలో ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవిస్తామని తెలిపారు. ఢిల్లీలో నిర్మించతలపెట్టిన తెలంగాణ భవన్‌కు సంబంధించిన భూమి విషయం కొలిక్కి వచ్చిందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ కమిషనర్ల సమక్షంలో ఆదివారం ఎంఓయూ చేసుకోబోతున్నట్టు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బసంత్‌నగర్ ఫ్లైఓవర్‌ను రెండు నెలల్లో పూర్తిచేసి ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు.

నల్లగొండ, హైదరాబాద్‌లో కొత్త కలెక్టరేట్లు

అవసరాన్ని బట్టి నల్లగొండ, హైదరాబాద్‌లో కొత్త కలెక్టరేట్లు నిర్మిస్తామని తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఉస్మానియా దవాఖానను త్వరలోనే అఖిలపక్షంతో కలిసి సందర్శించి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక తయారుచేస్తామని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయేందిరబోయి, ఈఎన్‌సీలు రవీందర్ రావు, గణపతిరెడ్డి, సీఈలు సతీశ్, మోహన్ నాయక్, మధుసూదన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎంతో సీపీఎం ప్రతినిధిబృందం భేటీ

- ప్రజాసమస్యలపై వినతిపత్రం అందజేత

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేతృత్వంలోని ఆ పార్టీ ప్రతినిధి బృందం శనివారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యింది. వివిధ ప్రజాసమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించింది. ఆరు గ్యారెంటీలను అమలుచేసే ప్రక్రియ ప్రారంభించడంపై హర్షం వ్యక్తంచేసింది. రైతులకు హక్కుపత్రాలు, కౌలు రైతులకు గుర్తింపుకార్డులు, వ్యవసాయ కార్మికులకు రోజుకూలీ రూ.600కు పెంపు, అర్హులైన పేదలకు 120 గజాల జాగాతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం ఆర్టీసీ కార్మికులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేత, ఉపాధ్యాయుల పదోన్నతులు, ధరణి పోర్టల్‌లో సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది. సీఎంను కలిసినవారిలో చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, ఎస్ వీరయ్య ఉన్నారు.

వేద విద్యాకేంద్రానికి 20 కోట్లు ఇవ్వండి

- దేశమంతా గర్వపడేలా వేద విద్యా సెంటర్‌ను తీర్చిదిద్దుతా
- తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేసి కొండంత వేదన తీర్చారు
- డీఎన్‌ఏ పేరుతో ఆధ్యాత్మిక బోధనలు
- ఆర్య జగత్తులో ప్రత్యేక గుర్తింపు
- సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ డీఎస్పీ నళిని

సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ డీఎస్పీ నళిని

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): అక్షరధామ్, లోటస్ టెంపుల్ మాదిరిగా తాను త్వరలో అంతర్జాతీయస్థాయిలో నిర్మించబోయే 'వేద విద్యా సెంటర్'కు రూ.20 కోట్లు విరాళం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ డీఎస్పీ నళిని ఆచార్య విన్నవించారు. ఉద్యోగానికి బదులుగా తాను ఏర్పాటు చేయబోయే వేద విద్యా సెంటర్‌కు నిధులు ఇవ్వాలని కోరారు. శనివారం ఆమె సచివాలయంలో సీఎంని కలిసి పలు విషయాలపై చర్చించారు. రెండేండ్లుగా ఆర్య జగత్తులో ప్రత్యేక గుర్తింపును, గౌరవాన్ని పొందుతున్నానని చెప్పారు. దయానంద సరస్వతికి తాను పూర్ణ సమర్పితురాలైయ్యానని, ఆయన చూపిన శ్రేయోమార్గంలో భారతీయ సంస్కృతి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం డీఎన్‌ఏ పేరిట వాట్సాప్ గ్రూప్‌లు, మూడు భాషల్లో యూట్యూబ్ చానల్స్ నిర్వహిస్తున్నట్టు వివరించారు. సామాన్యులకు అర్థమయ్యేలా ఆర్ష గ్రంథాలను రాస్తున్నానని తెలిపారు. వేదం, యజ్ఞం గురించి దేశవ్యాప్తంగా ప్రచారం చేయడానికి వేద విద్యాసెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఇటీవల తన గురించి వాకబు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సహృదయంతో వేద విద్యాకేంద్రానికి ఆర్థిక సాయం చేయాలని కోరారు. నాటి ఉద్యమాన్ని గుర్తు చేసి కొండంత వేదన తీర్చారని పేర్కొన్నారు.

డీఎస్పీగా చేరాలని ఎవ్వరూ అడగలేదు

మళ్లీ డీఎస్పీగా చేరాలని తనను ఎవరూ అడగలేదని, తానే ఆ ఉద్యోగాన్ని వద్దనుకొని ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు పెట్టినట్టు మాజీ డీఎస్పీ నళిని ఆచార్య తెలిపారు. కాగా నాడు ఉద్యమ సమయంలో జరిగిన కొన్ని అంశాలపై తన సర్వీస్ బుక్‌కు సంబంధించి సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. నాడు జరిగిన విషయాలపై ఎంక్వయిరీ కమిటీ వేసి, యాక్షన్ తీసుకోవాలని కోరినట్టు వెల్లడించారు. ఓ కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్‌లో ఇప్పటి వరకు తనకు గుర్తున్న విషయాలను రాసి సీఎంకు ఇచ్చానని వివరించారు. తనలా మరో ఆఫీసర్ ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో సీఎంకు పలు విషయాలు విన్నవించానని తెలిపారు.

డిసెంబర్ 7తర్వాత పెండ్లయినోళ్లకే

లక్ష.. తులం బంగారం

- అధికారంలోకి వచ్చిన రోజు నుంచే పథకాలు
- ఫిబ్రవరి నుంచి ఆరు గ్యారెంటీలు అమలు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యా భరోసా
- ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులకు పింఛన్
- ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నదని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్ష ఆర్థిక సాయంతోపాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిందని, ఆ తేదీ తర్వాత వివాహం చేసుకున్న వారు ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించి ప్రకటించిన విద్యా భరోసాను సైతం రానున్న విద్యాసంవత్సరం నుంచి అమలు చేస్తామని చెప్పారు.అర్హత కలిగిన ప్రతి వివాహితకు రూ.2500 సాయం అందిస్తామని తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో శనివారం జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాపాలనలో స్వీకరిస్తున్న అభయ హస్తం దరఖాస్తులను పరిశీలించి, అర్హులైనవారికి ఫిబ్రవరి నుంచి పథకాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. గ్యారెంటీల అమలుకు అర్హులు దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వమే దరఖాస్తులను ఉచితంగా అందజేస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేండ్లలో ఇంటి నిర్మాణం పథకాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేసిందని అన్నారు. చేయూత పథకం సైతం ప్రజలను అయోమయానికి గురిచేసిందని చెప్పారు. కొత్త పెన్షన్ల మంజూరును మూడేండ్లపాటు నిలిపివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులందరికీ పెన్షన్ వర్తింపజేస్తుందని చెప్పారు. జగిత్యాల నియోజకవర్గంలోని సీపీడబ్ల్యూ పథకాలు పునరుద్ధరించాలని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన లబ్ధిపొందడం లబ్ధిదారుల హక్కు అని, అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాన్ని వర్తింపజేస్తామని చెప్పారు.

టీచర్ల భర్తీకి మెగా డీఎస్సీ

- జిల్లాకో స్కిల్ యూనివర్సిటీ
- ఉమ్మడి జిల్లాలవారీగా ఏర్పాటు
- బడిలేని పంచాయతీ ఉండొద్దు
- మూసివేసిన బడులను తెరిపించండి
- విద్యాశాఖపై సమీక్షలో సీఎం రేవంత్

విద్యార్థులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో సీఎస్ శాంతికుమారి, విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల్లో పాఠశాలలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న గ్రామమైనా.. మారుమూల తండా అయినా తప్పకుండా సర్కారుబడి ఉండాల్సిందేనని, ఏ ఒక్క విద్యార్థి చదువుకోసం ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దని అధికారులకు సూచించారు. పాఠశాలలు నడిపేందుకు వీలుగా వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ పోస్టులను భర్తీచేయడం, మూసివేసిన స్కూళ్లను తెరవడంతో ఉత్పన్నమయ్యే ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని తెలిపారు. శనివారం సచివాలయంలో విద్యాశాఖపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లేరన్న నెపంతో మూసివేసిన బడులను తెరిపించాలని, ఎంత మంది పిల్లలున్నా.. సంఖ్యతో నిమిత్తంలేకుండా పాఠశాలలను నడపాల్సిందేనని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల ప్రాతిపదికన జిల్లాకు ఒక స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. కొడంగల్ నియోజకవర్గంతోపాటు తొమ్మిది జిలాల్లో ఈ స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యం గల ఉద్యోగులను సృష్టించేందుకు ఈ వర్సిటీలు తోడ్పడుతాయని తెలిపారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘకాల కోర్సులను ప్రవేశ పెట్టాలని అధికారులకు సూచించారు. గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లోని స్కిల్ యూనివర్సిటీలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం విద్య, పరిశ్రమలు, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు.

ఉత్తమ పాఠశాలలను తీర్చిదిద్దాలి

మన ఊరు – మన బడి పనుల పురోగతిపైనా సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేసి, ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల్లోని అవాంతరాలపై దృష్టిసారించాలని, అవాంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్కూళ్లకు విద్యుత్తు బిల్లుల క్యాటగిరీ మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. వ్యాపార, పారిశ్రామిక క్యాటగిరీ కింద బిల్లులు వసూలు చేయకుండా తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి గల మార్గాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్‌బోర్డు కార్యదర్శి శృతి ఓజా, సీఎంవో అధికారులు శేషాద్రి, షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలకు టాటా 'టెక్నాలజీ'

- ఐదేండ్లు అత్యాధునిక కోర్సుల్లో శిక్షణ
- 2 వేల కోట్లతో ఉపాధి ఆధారిత ట్రైనింగ్
- కాలం చెల్లిన కోర్సులకు మంగళం
- ప్రపంచంతో పోటీ పడేలా నైపుణ్య శిక్షణ
- ప్రభుత్వంతో టాటా టెక్నాలజీస్ చర్చలు
- సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐను అత్యాధునిక ఉపాధి శిక్షణ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఐటీఐలలో కాలం చెల్లిన కోర్సులను రద్దుచేసి, భవిష్యత్తు కాలానికి పనికివచ్చే కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. యువతకు ప్రపంచంతో పోటీపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని అన్నారు. సచివాలయంలో శనివారం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులు సీఎంతో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 50 ప్రభుత్వ ఐటీఐల్లో దాదాపు రూ.2 వేల కోట్లతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించడానికి సిద్ధమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని తెలిపారు. టాటా సంస్థతో తమ ప్రభుత్వం కలసి పనిచేస్తుందని, ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సంస్థతో ఎంవోయూను కుదుర్చుకోవడానికి ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. యువతకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రొబోటిక్స్ తయారీ, అధునాతన సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫయర్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో నైపుణ్యం అందించడానికి టాటా సంస్థ ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు.

వరల్డ్ క్లాస్ ట్రైనింగ్ సెంటర్లు

రాష్ట్రంలో దాదాపు లక్షమంది విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇచ్చేందుకు టాటా సంస్థ ముందుకు వచ్చింది. 4.0 స్కిల్లింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు వాటి నిర్వహణకు కావాల్సిన మెషినరీ, పరికరాలను, సాఫ్ట్‌వేర్‌ను ఈ సంస్థ అందిస్తుంది. శిక్షణకు ప్రతి ఐటీఐలో ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను టాటా నియమిస్తుంది. ఈ ప్రాజెక్టును ఐదేండ్లపాటు ఉచితంగా అందిస్తారు. సాంకేతిక వర్క్‌షాపులు, తయారీ రంగంలో ఉపాధి కల్పించడానికి 22 నూతన స్వల్పకాలిక, 5 దీర్ఘకాలిక కోర్సులను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ ప్రాజెక్ట్‌లో టాటా సంస్థ అందిస్తుంది. దీనికి సంబంధించి ఎంవోయూ విధివిధానాలు ఖరారు చేయడానికి రాష్ట్ర ఉపాధికల్పన, కార్మిక శాఖ, టాటా టెక్నాలజీతో సంప్రదింపులు జరుపుతున్నది. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, కార్మిక, ఉపాధికల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, సీఎంవో అధికారులు శేషాద్రి, షానవాజ్, అజిత్‌రెడ్డి, టాటా టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ పీవీ కౌల్గడ్, గ్లోబల్ హెడ్ వైస్ ప్రసిడెంట్ సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు అమ్మితే ఊరుకోం

- కొత్తవారే దరఖాస్తు చేసుకోవాలి: సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ప్రజాపాలన దరఖాస్తులు అమ్మితే ఊరుకోబోమని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజాపాలన దరఖాస్తుల సరళి, క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో రేవంత్‌రెడ్డి శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురికావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టంచేశారు. గతంలో లబ్ధి పొందనివారు, కొత్తగా లబ్ధిపొందాలనుకునేవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజా స్పందన తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు.

ప్రైవేటు వర్సిటీల్లోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి

- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలుచేయకుండా ప్రైవేటు యూనివర్సిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైంది కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల మార్గదర్శకాలపై సమగ్రంగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీలలో రిజర్వేషన్లు అమలుచేయడానికి అవసరమైతే అసెంబ్లీలో చట్టం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రైవేటు వర్సిటీలకు అనుమతులు, మార్గదర్శకాలు, ప్రభుత్వం నుంచి పొందుతున్న సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య, వసూలు చేస్తున్న ఫీజులు, ఫీజు రీయింబర్స్‌మెంటు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇండ్ల ప్లాట్లకు రిజిస్ట్రేషన్ అయినట్లు భూములను ధరణిలో చూపించినా ప్రైవేటు యూనివర్సిటీకి అనుమతిని ఇచ్చారని వీటిపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. యూనివర్సిటీకి అనుమతులు రాకుండానే అడ్మిషన్లు నిర్వహించిన ఒక కాలేజీ వ్యవహారం వల్ల గత విద్యాసంవత్సరంలో చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడిన విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సర్వ శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ)లో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద ఇప్పటిదాకా జరిగిన నిధుల వినియోగంపైనా సమగ్రంగా విచారణ జరిపి, నివేదికను ఇవ్వాలని ఆదేశించారు.

కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

కళ్యాణ వేదికలు

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:30 Yrs, 5'10", MS, USA, SWE, 150K, H140, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★రెడ్డి:30 Yrs, 5'10", MS, Canada SWE, 100K, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★కాపు:30 Yrs, 5'11", MBA, SWE, 12 L P/A, 70 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★మున్నూరు కాపు:35 Yrs, 5'10", B.Tech, Govt. Job, Hyd, 12 L గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★వెలమ:35 Yrs, 5'11", MS USA, H140, 180K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★పద్మశాలి:29 Yrs, 5'9", B.Tech, (ITI), SWE, 90 L, 30 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మిణ్స్:34 Yrs, 6 Ft, B.Tech, SWE, Hyd, 22L P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ముదిరాజ్:29 Yrs, 5'11", B.Tech, SWE, 30 L P/A, గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★గౌడ్స్: 30 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 7L P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★మాదిగ IInd Match: 33 Years, 5'6", MBA, SWE, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'6", MS, USA, SWE, 100K, H1B, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★రెడ్డి:26 Yrs, 5'5", M.Tech, (IIT) SWE, 8 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:25 Yrs, 5'3", M.Tech, (IIT), SWE, 13 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★మున్నూరుకాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★వెలమ:30 Yrs, 5'5", B.Tech, (BITS PILANI), SWE, 50 Lakhs P/A, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★పద్మశాలి:25 Yrs, 5'2", B.Tech, SWE, 6 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మిణ్:27 Yrs, 5'4", B.Tech, SWE, 50,000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★ముదిరాజ్:26 Yrs, 5'5", B.Tech, SWE, 40,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★గౌడ్స్:27 Yrs, 5'6", MBA, SWE, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★యాదవ IInd Match: 35 Yrs, 5'4", B.Tech, SWE, 24 Lakhs P/A, Any Caste గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, abroad Matches Fast Settlement: (For Reddy's Only) (Telangana) Cont:K.C. Reddy, Address: 106, A.K. Enclave, Phase-II, 8-2-350, Road No.3, Banjara Hills (Near A.P.Furniture Mall), Hyd.
Ph: 9849321309 / 9347807015
PLEASE CHECK MY WHATSAPP STATUS
Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

★ Reddy/Rich/Industrialist/B.Tech 1990/6'/1000 Cr.* 1989/5'11"/500 Cr. *1995/5'9"/500 Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

★ Reddy/Big Business/B.Tech/ MBA/1997/6'/150 Cr. *1995/6'/100 Cr. * 1994/ 5